www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust


| మంగళవారం | 03-06-2025 |




## రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

▪ హాజరైన ప్రపంచ సుందరి సుచాత

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఎట్‌హోమ్‌లో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నిర్మాత దిల్‌రాజు దంపతులు హాజరయ్యారు. వీరితో పాటు తాజాగా మిస్‌వరల్డ్‌గా ఎంపికైన థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత, మొదటి ముగ్గురు రన్నరప్‌లు పాల్గొన్నారు. – **వాస్తవం, హైదరాబాద్**




# గివే ముఖాలేసుకునే వంద గెలుస్తారా..!

## అరాచకశక్తులుగా మారిన సిట్టింగులు..!

### అయినా పట్టించుకోని దురహంకారం కేసీఆర్‌ది..

### జనాలు ఛీ థూ అన్నా వారికేనా మళ్లీ మళ్లీ... !

### తప్పులు తెలిసినా దిద్దుకోని వైనం..

### ఇప్పుడు మళ్లీ అవే అహంకారపూరిత మాటలు..

**(దండుగుల శ్రీనివాస్)**

మాకెవరితో కసే ఖర్మ పట్టలేదన్నాడు హరీశు. ఒంటరిగానే పోతమన్నాడు. ఒంటి చేత్తో వంద గెలుచుకొస్తాం ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే అని కూడా వాగేశాడు. సేమ్ మామ లెక్కనే. బామ్మర్ది తీరుగనే. ఏ మాత్రం అహం తగ్గలేదు ఎవరికి. తగ్గేదేలేదంటుందా కల్వకుంట్ల కుటుంబం. కవితక్క చెప్పింది నిజమే. మళ్లీ వాళ్లకే ఇంచార్జిచ్చాడు కేసీఆర్. అంతకు మించి చేసేదేముంలే. పదేండ్లు బాగా పెంచి పోషించాడు. జనాలు చీ థూ అని చీదరించుకున్నా.. ఇ కేసీఆర్‌కు హుకూం అన్నాడు. జనంతోనే ఢీ కొట్టాడు. ఫలితం ఫామ్‌హౌజ్‌లో పండవెట్టారు జనాలు. అయినా మారలేదు. కాంగ్రెస్ పై పెరుగుతున్న వ్యతిరేకత ..వారిలో అహం తగ్గించేలా చేయలేదు. మరింత పెరిగేలా చేసిం. జనాలు తప్పు తెలుసుకున్నారు. వాళ్లకు తగిన శాస్తి జరిగిం. ఇక చచ్చినట్టు మమ్మల్నే ఎన్నుకోవాలె. మేము క్కు. ఇగో ఇట్లనే ఆలోచిస్తున్నారు. ఎక్కడికి పోయినా ఇవే పిచ్చి కూతలు కూస్తున్నారు. అప్పుడే మళ్లీ అధికారంలోకి వచ్చినట్టే కలలు కుంటున్నారు. అట్లనే బీహేవ్ చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వంద గెలుస్తామంటున్న హరీశ్.. గివే ముఖాలేసుకుని వంద సీట్లు గెలుస్తారా..? జనం మళ్లీ నేలకేసి కొడితే పాతాళానికే పోతారు. మరి వారిని మార్చరెందుకు..? వాళ్ల జుట్టు మీ చేతుల్లో ఉందా..? మీ కుత్తుక వాళ్ల చేతుల్లో ఉందా..? ఒకరిదొకరు విడదీయరాని బంధం. కవిత బయటకు పోయిందే మంచిదైం. మాకు ఇక తిరుగులేదనుకుంటున్నారు చాలా మం. మళ్లీ మళ్లీ వాళ్లే పోటీ చేస్తారట. జనాలు యాక్ థూ అన్నా. మూడు సార్లు ఇచ్చిన వాళ్లకే ఇచ్చి వారిని అరాచకశక్తులుగా పెంచి పోషించిన కేసీఆర్‌కు ఇంత శాస్తీ జరగ్సాందే. ఇంకా తేరుకోకపోతే ఇంకా ఇంకా కావాల్సిందే. చిత్తుగా ఓడిన ఎమ్మెల్యేలు ఇంకా ఇంచార్జిల ముఖమేసుకుని తిరుగుతున్నారు. పార్టీని సంకనాకిచ్చినోళ్లు మళ్లీ మాదే రాజ్యమని కాలరెగురేసుకుని.. బయలుదేరారు. కార్యకర్తలను, ఉద్యమకారులను కా చెప్పులాగా చూసి జనాల జీవితాలతో ఆడుకున్న బలిసిన పంకొొక్కులే మళ్లీ మాది నల్లముఖం కాదు.. తెల్లముఖమే అని పౌడర్ కొట్టుకుని రెడీ అవుతున్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు కూడా ఏం తక్కువ కాదు. చావు తప్పి కన్నులొట్టబోయిన చందంగానే ఆ ముఖాలూ గెలిచాయి. అంటే అన్నింటా... అంతటా రెండు టర్ములు చేసిన వీరందరినీ జనం వద్దురా నాయన మీరు అనే తీర్పే ఇచ్చారు. అగో ఇప్పుడు కేసీఆర్ ఇంకా వారినే పట్టుకుని వేలాడుతున్నాడు. మళ్లీ మాదే అధికారం అని ఫామ్‌హౌజ్‌లో పండుకుని పగటికలలు కంటున్నాడు. వేదికల మీద బావబామ్మర్దులిలా తొడలు చరుచుకుంటూ శపథాలు చేస్తూ మేం మారలే.. మేమింతే.. మేమింతేనని ఎప్పటికప్పుడు నిరూపించుకుంటున్నారు.



## సీఎం సీటులో కేసీఆర్ ఉన్నా ప్రశ్నించాల్సిందే..!

### కవులు ప్రశ్నించడం మానొద్దు..!

### ఎవరికీ తలొంచొద్దు..! ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..

**హైదరాబాద్- వాస్తవం ప్రతినిధి:**

సీఎం సీటులో ఎవరు కూర్చున్నా ప్రశ్నించడం మానొద్దని కవులకు పిలుపునిచ్చారు కవిత. సీఎం సీటులో తన తండ్రి కేసీఆర్ ఉన్నా సరే కవులు ప్రశ్నిస్తూనే ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ నోత్సవం సందర్భంగా తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో నిర్వహించిన యువ కెరటాలు కవి సమ్మేళనం నిర్వహించారు. కవులు ఏ పాలకుడి ముందు కూడా తలవంచకూడదు.. పాలనలో లోపాలను ఎత్తి చూపాల్సిందేనన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పేవాడే నిజమైన కవి అని, తెలంగాణ ఉద్యమ కాలంలో యువత ఆత్మ బలిదానాలను కవులు తమ కవితల ద్వారా చెప్పేవారన్నారు. భవిష్యత్ తెలంగాణ అభివృద్ధి కోసం మన నీళ్లు, వనరుల రక్షణ పై కవిత్వం రావాలన్న ఆమె.. కవులపై ఉన్న బాధ్యత పెద్ద.. సమాజాన్ని సరైన బాటలో నడిపేదే కవిత్వమేనన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా కవి ఆ పాలకులను ప్రశ్నిస్తూనే ఉండాలి.. మా నాన్న అధికారంలో లేరు కాబట్టే నేను ఇలా చెప్తున్నానని అనుకోవద్దు అని రేపు కేసీఆర్ ఉన్నా కేటీఆర్ ఉన్నా... కవితే ఉన్నా ప్రశ్నించడం మానొద్దనే విషయాన్ని ఆమె ఇలా పరోక్షంగా వెల్లడించారు.



## కేసీఆర్ పాపాల వల్ల..

### ఇప్పుడు పాలన నల్లేరు మీద నడక కాదు..!

### ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**గన్పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్ నివాళి**

**ముఖ్య అతిథిగా జపాన్ కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ**

**రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర అవతరణ సంబరాలు**

**వాస్తవం, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అవతరణ దినోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్‌పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలెంట్రీ, 11 మందికి మెడల్ ఫర్



మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్‌కు కాళోజీ పురస్కారం అందించారు.